క్లుప్తంగా

జగనన్నను మరోసారి ఆశీర్వదించండి



32వ వార్డు అహ్మదీనగర్‌లో వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

హిందూపురం: అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రంలో ప్రజలందరికీ సుభిక్ష పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని హిందూపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ నాయకుడు గుడ్డంపల్లి వేణురెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపాల్టీ పరిధిలోని 32వ వార్డు అహ్మద్‌నగర్‌లో కౌన్సిలర్ రేష్మాభాను అధ్యక్షతన ఏ బ్లాక్ కన్వీనర్ సాధిక్, జేసీఎస్ కన్వీనర్ నౌషాద్ ఆధ్వర్యంలో వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. అలాగే వార్డులో చేపట్టిన అభివృద్ధి, ప్రజలకు అందించిన సంక్షేమ పథకాల బోర్డును ప్రదర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బలరామిరెడ్డి, ముత్తవల్లి ఖలీల్, కౌన్సిలర్లు రోషన్ అలీ, ఆసీఫ్, మల్లికార్జున, షాజియా, అయుబ్ తదితరులు పాల్గొన్నారు.

కేబుల్ చోరీ

అగళి: మండల పరిధిలోని ఇరిగేపల్లిలో సోమవారం రాత్రి పలువురు రైతులకు చెందిన కేబుల్ చోరీకి గురైంది. రైతులు కామరాజు, హనుమంతరాయప్ప, శివన్న, మల్లేష్, గేంటప్ప వ్యవసాయ బోరుబావికి అమర్చిన, తాగునీటి బోరుబావికి అమర్చిన మొత్తం 120 మీటర్ల కేబుల్‌ను దుండగులు అపహరించుకెళ్లారు. ఈ ఘటనపై బాధిత రైతులు స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

ఉల్లాసంగా క్రీడా పోటీలు



మడకశిర మండలం వైబీ హళ్లిలో క్రీడా సామగ్రి అందజేస్తున్న దృశ్యం

పెనుకొండ రూరల్/గోరంట్ల/మడకశిరరూరల్: ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఉత్సాహంగా జరుగుతున్నాయి. మంగళవారం పెనుకొండ, గోరంట్ల, మడకశిర మండలాల్లోని వివిధ గ్రామాల్లో పోటీలను నిర్వహించారు. కబడ్డీ, బ్యాడ్మింటన్, క్రికెట్ తదితర పోటీలు పెట్టారు.

పాఠశాల అభివృద్ధికి కృషి చేయండి

రొళ్ల: ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి కోసం స్కూల్ కమిటీ సభ్యులు, ఉపాధ్యాయులు కృషి చేయాలని ఎంఈఓ శ్రీధర్ తెలిపారు. 17వ విడత సామాజిక తనిఖీలో భాగంగా మంగళవారం సోషియల్ ఆడిట్ టీం సభ్యులు క్రిష్టప్ప, సరస్వతి, తులసి తదితరులతో కలిసి మండలంలోని కాకి, రత్నగిరి, రొళ్ల జెడ్పీహెచ్ఎస్, టీజీ హళ్లి ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు.

వాల్మీకులకు ప్రాధాన్యతిచ్చే వారికే మద్దతు



మాట్లాడుతున్న వాల్మీకి రాష్ట్ర కన్వీనర్ కోనాపురం ఈశ్వరయ్య

హిందూపురం టౌన్: వాల్మీకులకు రాజకీయ ప్రాధాన్యత కల్పించే వారికే తమ మద్దతు ఉంటుందని ఆంధ్రప్రదేశ్ వాల్మీకి సంఘం రాష్ట్ర కన్వీనర్ కోనాపురం ఈశ్వరయ్య అన్నారు. మంగళవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. రాయలసీమ వ్యాప్తంగా 2 ఎంపీ స్థానాలు, 6 ఎమ్మెల్యే సీట్లను ప్రతి పార్టీ కేటాయించాలన్నారు. సమావేశంలో వాల్మీకి సంఘం నాయకులు మూర్తి, వినయకృష్ణ, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

మారెమ్మకు ప్రత్యేక పూజలు



అలంకరణలో మారెమ్మ

పావగడ: తాలూకాలోని నిడుగల్ హోబళికి చెందిన క్యాతగానహళ్లి, హొట్టిబొమ్మనహళ్లి గ్రామాలకు చెందిన కావలు మారెమ్మదేవికి మంగళవారం విశేష పూజలు చేశారు. విగ్రహాన్ని ప్రతిష్టించి 41 రోజులు పూర్తవడంతో భక్తులు పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.



అమరాపురం మండలం వీరాపురంలో మందులను పంపిణీ చేస్తున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ మంజువాణి

ఆరోగ్యమస్తు !

- రెండో విడత 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమం ప్రారంభం
- ఆరోగ్యాంధ్రప్రదేశే సీఎం జగన్ లక్ష్యమన్న ప్రజాప్రతినిధులు

జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. హిందూపురం, మడకశిర నియోజకవర్గాల్లోని పలు ప్రాంతాల్లో మంగళవారం ఆరోగ్య సురక్ష క్యాంపులను నిర్వహించారు. దీనికి ప్రజల నుంచి మంచి స్పందన లభించింది.

అమరాపురం: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండొచ్చని ఎంపీపీ ఈరన్న, డిప్యూటీ డీఎంహెచ్ఓ మంజువాణి అన్నారు. మంగళవారం అమరాపురం గ్రామ సచివాలయం 1 పరిధిలోని వీరాపురం ప్రాథమిక పాఠశాలలో ఎంపీడీఓ మునిస్వామి ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమాన్ని ఎంపీపీ ఈరన్న, జెడ్పీటీసీ సభ్యురాలు స్వారక్క ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం డిప్యూటీ డీఎంహెచ్ఓ మంజువాణి మంగళవారం వీరాపురం గ్రామంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. రోగులు ఎంతమంది వచ్చారు, ఎలాంటి సౌకర్యాలు కల్పించారు. తదితర విషయాలను పరిశీలించారు. ఎంపీడీఓ మునిస్వామి, వైద్యులు అంబరీష్, సతీష్, చక్రధర్, ఎంపీహెచ్ఈఓ రెడ్డప్ప, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరు: ప్రజారోగ్యం కోసం సీఎం జగన్ నిరంతరాయంగా కృషి చేస్తున్నారని హిందూపురం మున్సిపల్ చైర్మన్ ఇంద్రజ, జెడ్పీటీసీ అనూష అన్నారు. మంగళవారం మండలంలోని చాగలేరులో నిర్వహించిన రెండో విడత "జగనన్న ఆరోగ్య సురక్ష" కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. ఆరోగ్యశ్రీ పరిధిని రూ.5 లక్షల నుంచి ఏకంగా 25 లక్షలకు పెంచడం చారిత్రాత్మకమన్నారు. సీఎం జగన్ విద్య, వైద్యంపై వేల కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నరేష్‌కృష్ణ, వైద్యాధికారి నికేష్, సర్పంచ్ జయలలిత, ఎంపీటీసీ జగన్మోహన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ బయప్ప, నాయకులు రాజారెడ్డి, నాగరాజు యాదవ్, జనార్దన్‌రెడ్డి, రమేష్, శంకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రొళ్ల: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా అందిస్తున్న వైద్య సేవలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని జెడ్పీటీసీ సభ్యుడు అనంతరాజు పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని హొట్టేబెట్ట ప్రాథమిక పాఠశాల ఆవరణలో రెండో విడత 'జగనన్న ఆరోగ్య సురక్ష' కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. వైద్యులు సౌందయ్య, కాశివిశ్వనాథ్, అనిల్ తదితరులు 118 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ ఆజాద్, ఈఓఆర్డీ కృష్ణప్ప, పీహెచ్ఎన్ సుధారాణి, తదితరులు పాల్గొన్నారు.

అగళి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగా పెద్ద వేస్తోందని స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఆర్‌జీ పల్లిలో సర్పంచ్ సన్నమ్మ అధ్యక్షతన రెండోదశ జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీఓ రవిప్రసాద్ మాట్లాడుతూ.. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం 135 మందికి వైద్యులు పరీక్షలు మందులు అందించారు. కార్యక్రమంలో వైద్యులు ప్రణత్ కుమార్, మహమ్మద్ దాంది, శ్రీనివాసరావు ,శివనంద తదితరులు పాల్గొన్నారు. సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే ప్రభుత్వం గ్రామ స్థాయిలోనే అన్ని రకాల వ్యాధులకు వైద్య చికిత్సలు అందించడానికి రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహిస్తోందని సర్పంచ్ కరియన్న, వైస్ ఎంపీపీ మూర్తి తెలిపారు. మండల పరిధిలోని హారేసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు, వైద్య సిబ్బంది రోగులకు వివిధ వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను అందించారు. కార్యక్రమంలో డాక్టర్ మాధుర్య, ఎంపీడీఓ సోనిబాయి, ఈఓఆర్డీ శైలజ, ఎస్సీ సెల్ మండల నాయకుడు లక్ష్మీనారాయణ, గ్రామ కార్యదర్శి ఆనంద్‌కుమార్, ఎంఈఓ నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.



రొళ్ల మండలం హొట్టేబెట్టలో వృద్ధురాలికి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం



చిలమత్తూరు మండలం చాగలేరులో మందులు పంపిణీ చేస్తున్న ప్రజాప్రతినిధులు



అగళి మండలం ఆర్‌జీ పల్లిలో మహిళకు రక్త పరీక్ష నిర్వహిస్తున్న దృశ్యం



మడకశిర మండలం హారేసముద్రంలో పరీక్షలు చేయించుకుంటున్న వైస్ ఎంపీపీ మూర్తి

ఎమ్మెల్యే బాలకృష్ణది కపటప్రేమ



సంక్షేమ లబ్ధిని వివరిస్తున్న వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త దీపిక

హిందూపురం అర్బన్: 'ఇది మీ ప్రభుత్వం.. మీ సేవకే మేమున్నాం.. ముఖ్యమంత్రి జగన్ అందజేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందించడమే ధ్యేయం. ఎప్పుడో చుట్టపు చూపుగా వచ్చే ఎమ్మెల్యే బాలకృష్ణ ఇలా ఎప్పుడైనా మీ గడప వద్దకు వచ్చారా.. ఎన్నికలు సమీపించడంతో ప్రజలను మోసం చేసేందుకు మరోమారు ప్రజలపై కపటప్రేమ ప్రదర్శిస్తున్నారు' అని వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త టీఎన్ దీపిక విమర్శించారు. వైఎస్సార్‌సీపీ నాయకురాలు మధుమతిరెడ్డితో కలసి మంగళవారం మండలంలోని చౌళూరు పంచాయతీలో గడప గడపకూ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరిస్తూనే స్థానిక సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్హులై ఉండి సంక్షేమ పథకాలు ఇప్పటికీ అందకపోతే వెంటనే సచివాలయ సిబ్బందితో కలవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ రత్నమ్మ , జెడ్పీటీసీ నాగభూషణం, సర్పంచ్ నంజప్ప, ఎంపీటీసీ కృష్ణవేణి, వైస్ ఎంపీపీ రామాంజినేయులు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ రాము, ఆర్టీటీ నటరాజ్, రంగనాథ్, రాజు, చాలప్ప, చంద్ర, చౌడప్ప, బాబురెడ్డి, అనిల్‌రెడ్డి, తిమ్మారెడ్డి, సుధాకర్‌రెడ్డి, విజయ్, ఉపేంద్ర, సావిత్రమ్మ, సుబ్బిరెడ్డి, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.

'ముఖ్యమంత్రిని విమర్శించేస్థాయి గుండుమలకు లేదు'

అమరాపురం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌ను విమర్శించేస్థాయి మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లేదని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ త్రిలోక్‌నాథ్ తెలిపారు. ఆయన అమరాపురంలో విలేకరులతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం గుండుమల తిప్పేస్వామి సీఎం వైఎస్ జగన్ మీద అవాక్కులు చవాక్కులు పేలారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. రాష్ట్రంలో జగనన్నకు వస్తున్న ప్రజాదరణను చూసి తట్టుకోలేకనే ఇష్టానుసారం మాట్లాడుతున్నారని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో అందినకాడికి దోచుకుంది నిజం కాదా అని ప్రశ్నించారు.

ఉపాధి పనులపై సమీక్ష

రొద్దం: మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశపు భవనంలో మంగళవారం ఉపాధి హామీ పథకంపై అధికారులు సమీక్ష సమావేశం నిర్వహించారు. ఉపాధి పనుల పురోగతి, కూలీల సంఖ్య, పనుల ప్రణాళికలపై చర్చించారు. ఎంపీడీఓ రాబర్ట్‌విల్సన్ , ఏపీఓ రషీద్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే గ్రామసభలు

అమరాపురం: గ్రామ పంచాయతీ పరిధిలో ప్రజల సమస్యలను పరిష్కరించడానికే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు సర్పంచ్ వాగేష్, కార్యదర్శి భాస్కర్ తెలిపారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఉప సర్పంచ్ సిద్దేశ్వరప్ప, వార్డు సభ్యులు అధికారులు పాల్గొన్నారు.

రాముడి అక్షింతల పంపిణీ



అక్షింతలు పంపిణీ చేస్తున్న రామ భక్తులు

పావగడ: అయోధ్య నుంచి తీసుకువచ్చిన రాముడి అక్షింతలను స్థానిక ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు, రాముడి భక్తులు పావగడ తాలూకా వ్యాప్తంగా పంపిణీ చేస్తున్నారు. ఇందులో భాగంగానే మంగళవారం వైఎన్ హొసకోటలో అక్షింతలు పంపిణీ చేశారు. అలాగే రామ మందిర ఆహ్వాన పత్రిక అందించారు.

పంటకోత ప్రయోగాలు

గోరంట్ల: పంటకోత ప్రయోగాల్లో భాగంగా మంగళవారం మండల పరిధిలోని వడిగేపల్లి, జక్కసముద్రం గ్రామల్లో కందిలో పంటకోత ప్రయోగాలు నిర్వహించారు. ఏఓ అధికారి మునికృష్ణ , ఓరియంటల్ ఇన్సూరెన్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

మడకశిరరూరల్: మండల పరిధిలోని హారేసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను మంగళవారం ఎంఈఓ నరసింహమూర్తి పరిశీలించారు. ఈ సందర్భంగా విద్య ప్రగతి, భోజన పథకం అమలు తీరును విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పథకం నాణ్యతను పరిశీలించి పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదో తరగతి విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉత్తమ ఫలితాలు సాధించాలని సూచించారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

మడకశిరరూరల్: విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని కల్లుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం కృష్ణమోహన్‌రెడ్డి, పీఈటీ ప్రకాష్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులు అశోక్‌కుమార్, రామానందం వితరణ చేసిన 32 జతల క్రీడా దుస్తులను క్రీడాకారులకు అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాధవీలత, ఎస్తేర్‌రాణి, నాగేంద్ర, రాజు, అశ్వర్థనారాయణ తదితరులు పాల్గొన్నారు.

యానిమేటర్ పనితీరుపై ఆందోళన

రొళ్ల: మండల పరిధిలోని కె.బ్యాడిగెర యానిమేటర్ పనితీరుపై పొదుపు సంఘం సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం వైకేపీ కేంద్రం వద్దకు చేరుకొని నిరసన తెలిపారు. యానిమేటర్ మంజునాథ్ అనుకూలంగా ఉన్న వారికే రుణాలు ఇప్పిస్తున్నారని ఆరోపించారు. యానిమేటర్‌ను తొలగించాలని వైకేపీ అధికారులతో వాగ్వాదానికి దిగారు. అనంతరం జెడ్పీటీసీ అనంతరాజు, ఎంపీపీ కవిత, వైకేపీ అధికారులు సమక్షంలో కె.బ్యాడిగెరలో పొదుపు సంఘాల సభ్యులతో సమావేశం నిర్వహించారు. అయితే యానిమేటర్‌ను తొలగించే విషయంలో సభ్యులు ఏకాభిప్రాయానికి రాకపోవడంతో బుధవారానికి వాయిదా వేశారు.



అధికారులతో వాగ్వాదానికి దిగిన మహిళలు, నాయకులు

పనులు అడ్డుకుంటే చర్యలు

హిందూపురం: పారిశుద్ధ్య కార్మికులు డిమాండ్ల సాధన కోసం నిరసనలు చేయడం తప్పులేదు. కానీ ప్రజలు ఇబ్బందిపడేలా చేయడం సరికాదు. ప్రత్యామ్నాయంగా కార్మికులతో పనులు చేస్తుంటే అడ్డుకోవడం సరికాదని మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలో పలుచోట్ల తాత్కాలిక సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేస్తుండగా నిరసనలో ఉన్న వారు అడ్డుకోవడంపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఇస్తెమా నిర్వహణకు సహకరిస్తాం



ముస్లిం, మైనార్టీలతో మాట్లాడుతున్న ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్

హిందూపురం: పట్టణంలోని పరిగి రోడ్డులో ఈనెల 3, 4 తేదీల్లో నిర్వహించనున్న ఇస్తెమాకు తమ వంతు సహకారం అందిస్తామని ఏపీ ఆగ్రోస్ చైర్మన్ నవీన్ నిశ్చల్ అన్నారు. అందుకు సంబంధించిన ఏర్పాట్లను ఆయన మంగళవారం పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీల్లో ప్రతిభ

పరిగి: మండలంలోని శిరేకోళం పంచాయతీ ధనాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కుమారి మంజుల ఇటీవల విజయవాడలో జరిగిన కౌశల్ పోటీల్లో ప్రతిభ చూపి ద్వితీయస్థానంలో నిలిచింది. ఈ నేపథ్యంలో మంగళవారం ఎస్‌సీఈఆర్టీ ప్రాజెక్టు డైరెక్టర్ ప్రతాప్‌రెడ్డి, కౌశల్ రాష్ట్ర కోఆర్డినేటర్ విజ్ఞాన భారతి ఆధ్వర్యంలో మంజులకు ప్రశంసాపత్రం, రూ.3 వేల నగదు అందజేశారు.

దశరథరామిరెడ్డిని విడుదల చేయాలి

హిందూపురం టౌన్: రాయలసీమ నీటి హక్కుల కోసం పోరాడుతున్న బొజ్జ దశరథరామిరెడ్డిని అరెస్ట్ చేయడం దారుణం. ఆయన్ను వెంటనే విడుదల చేయాలని జలసాధన సమితి నాయకులు కోరారు. మంగళవారం పట్టణంలో జలసాధన సమితి అధ్యక్షుడు ధనాపురం వెంకట్రామిరెడ్డి, ఓపీడీఆర్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీనివాసరావులు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు.

బీమా కార్డుల అందజేత



కార్మికులకు బీమా కార్డులు అందిస్తున్న దృశ్యం

హిందూపురం అర్బన్: హిందూపురం వ్యవసాయ మార్కెట్ హమాలీ సంఘం కార్మికులకు మార్కెట్ హమాలీ సంఘం గౌరవ అధ్యక్షుడు కొండూరు వేణుగోపాలరెడ్డి మంగళవారం ఇన్సూరెన్స్ ఐడీ కార్డులు అందించారు. ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.10 లక్షల వరకూ బీమా, గాయపడిన వారికి రూ.60 వేలు అందనుంది. 374 కుటుంబాలకు ఉచిత బీమా ద్వారా లబ్ధి చేకూరనుంది.

తప్పిన ప్రమాదం



ఇంటి వైపు దూసుకెళ్లిన లారీ

మడకశిరరూరల్: మండల పరిధిలోని జీబీపాళ్యం బస్టాండ్ సమీపంలో మంగళవారం తెల్లవారజాము సమయంలో మడకశిర వైపు నుంచి మంగళూరుకు వెళ్తున్న ఓ లారీ అదుపు తప్పి జబీల్‌బేగ్ అనే వ్యక్తి ఇంటి వైపు దూసుకెళ్లింది. ఇంటి వద్ద గుంత ఉండడంతో అక్కడే లారీ ఆగిపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు.

తగ్గిన మిర్చి దిగుబడి

హిందూపురం అర్బన్: హిందూపురం వ్యవసాయ మార్కెట్‌కు మంగళవారం 168 క్వింటాళ్ల మిర్చి వచ్చినట్లు మార్కెట్ కార్యదర్శి కిషోర్‌కుమార్ తెలిపారు. మార్కెట్‌కు ఎండు మిర్చి రావడం తగ్గిందన్నారు. ధరలు గరిష్టం క్వింటాలుకు రూ.22,000, సగటు రూ.14,000, కనిష్టం రూ.9000 పలికాయన్నారు.

పాఠశాలల్లో వరుస దొంగతనాలు

- విలువైన సామగ్రిని ఎత్తుకెళ్తున్న వైనం
- ఇబ్బందులు పడుతున్న విద్యార్థులు



దుర్గాబాయి దేశ్‌ముఖ్ పాఠశాల గేటు తాళాలు పగులగొట్టిన దృశ్యం

హిందూపురం టౌన్: పాఠశాలల్లో వరుస దొంగతనాలు ఉపాధ్యాయులు, విద్యార్థులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోంది. తరగతి గదుల్లోకి రాళ్లు వేయడం, గేటు బీగాలు రాకుండా అందులో సీసం పోయడంతో పాటు విలువైన సామగ్రిని మాయం చేస్తున్నారు.

దొంగల హల్‌చల్

పట్టణంలోని ఎంజీఎం మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో దుర్గాభాయి దేశ్‌ముఖ్ మున్సిపల్ ప్రాథమిక పాఠశాల, జవహర్‌లాల్ నెహ్రూ ఉర్దూ పాఠశాల, భవిత కేంద్రాలు ఉన్నాయి. వీటన్నింటికీ సంబంధించి ఒకే గేటు ఉంది. ప్రతి ఒక్కరూ తాళాలు వేసుకుని వెళ్తున్నా .. రాత్రి సమయాల్లో గుర్తు తెలియని వ్యక్తులు హల్‌చల్ చేస్తున్నారు. గేటు తాళాలను పగులగొట్టి పాఠశాలల తలుపులను పగలగొడుతున్నారు. ఇప్పటికే దుర్గాభాయి దేశ్‌ముఖ్ పాఠశాలలో ప్రొజెక్టర్, ఐరిష్ ల్యాబ్, మోటర్ తదితర విలువైన వస్తువులు చోరీకి గురయ్యాయి. అలాగే భవిత కేంద్రం, ఉర్దూ పాఠశాలల్లోనూ పలు వస్తువులు దొంగతానికి గురయ్యాయి. దీనిపై గతంలోనే దుర్గాబాయి దేశ్‌ముఖ్ పాఠశాల హెచ్ఎం స్థానిక వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఆ తర్వాత సైతం పాఠశాలలో నిల్వ ఉంచి బియ్యం, కందిబేడలు, బకెట్లు, వంట సామగ్రిని చోరీ చేశారు. ఇటీవల గేటు తాళాలను పగలగొట్టి పాఠశాలకు ఉన్న కిటికీలను దొంగిలించారు. అలాగే పాఠశాలలకు వేసిన తాళాల్లోకి ఆకతాయిలు సీసం వేస్తూ ఇబ్బందులు గురి చేస్తున్నారని ఉపాధ్యాయులు వాపోతున్నారు. తరగతి గదుల్లోకి రాళ్లు వేసి వెళ్తుండటంతో విద్యార్థులు అసౌకర్యానికి గురవుతున్నారు.

పోలీసు స్టేషన్లు ఉన్నా...

ఎంజీఎం మున్సిపల్ ఉన్నత పాఠశాలలోనూ పలు దొంగతనాలు జరుగుతున్నాయి. పాఠశాల ఆవరణలోని గదికి సంబంధించిన పెద్ద గేటు సైతం మాయమైంది. దీంతో పాటు ఆకతాయిలు తలుపులను పగలగొట్టారు. ఎంజీఎం పాఠశాలకు వాచ్‌మెన్ ఉన్నప్పటికీ దొంగతనాలు, ఆకతాయిల ఆగడాలు ఆగడం లేదని ఉపాధ్యాయులు, విద్యార్థులు వాపోతున్నారు. దొంగతనాల విషయంలో వాచ్‌మెన్లపై కూడా ఆరోపణలున్నాయి. పాఠశాలలకు ఆనుకునే అప్‌గ్రేడ్ పోలీస్‌స్టేషన్, రూరల్ పోలీస్‌స్టేషన్లు ఉన్నప్పటికీ వరుస దొంగతనాలు జరుగుతుండటం విశేషం.

ఫిజియోథెరఫీ సామగ్రి చోరీ

ఎంజీఎం పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో సోమవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. భవిత కేంద్రం తలుపులు పగలగొట్టి అందులో ఉన్న ఫిజియోథెరఫీ సామగ్రి, ఇతర వస్తువులను ఎత్తుకెళ్లారు. సమాచారం తెలుసుకున్న ఎంఈఓ గంగప్ప పాఠశాలను పరిశీలించి సమాచారాన్ని వన్‌టౌన్ పోలీసులకు అందించారు. వన్‌టౌన్ ఏఎస్ఐ ఆదినారాయణ ఘటనా స్థలాన్ని పరిశీలించి, వివరాలను సేకరించారు.

హైస్కూల్ తనిఖీ

పెనుకొండ రూరల్: మండలంలోని వెంకటగిరిపాళ్యంలోని హైస్కూల్‌ను డీవైఈఓ రంగస్వామి మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. పాఠశాలలోని మౌలిక వసతులు, మధ్యాహ్న భోజనంపై ఉపాధ్యాయులు, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.